క్లుప్తంగా

నేడు గంగమ్మ తిరునాల

ముద్దనూరు : మండలంలోని బొందలకుంట గ్రామంలో ఆదివారం శ్రీగంగమ్మ ఆలయం వద్ద మధ్యాహ్నం నుంచి తిరునాల కార్యక్రమం ప్రారంభమవుతుందని గంగమ్మ ఆలయ నిర్వాహకులు తాటి సుబ్బరాయుడు తెలిపారు.

ఆర్‌బీకేలలో రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి



వేములలో శనగలు తూకం వేస్తున్న ఏడీఏ అశోక్‌రెడ్డి

పులివెందుల రూరల్ : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని రైతులు ఆర్‌కేబీలలో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప తెలిపారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం శనగల మద్దతు ధర రూ.5335లుగా నిర్ణయించిందన్నారు. రైతులు మొబైల్‌కు మెసేజ్ రాగానే ఆర్‌బీకే వద్దకు పండించిన శనగలను తీసుకురావాలన్నారు. రైతులు శనగలు తీసుకువచ్చిన గోనె సంచులను తిరిగి ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి శనగ రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వేముల : ప్రభుత్వం మద్దతు ధరతో రైతుల నుంచి శనగలను కొనుగోలు చేస్తోందని.. శనగల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ అశోక్‌రెడ్డి కోరారు. వేములలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న గోడౌన్‌లలో శనివారం శనగల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. శనగ పంటకు ఈ-క్రాప్ చేయించుకున్న రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాలలో శనగలను అమ్ముకునేందుకు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ చెన్నారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆర్‌జేడీపై దాడి హేయమైన చర్య

– ఖండించిన ఎస్టీఎఫ్ సంఘ నాయకులు

కడప ఎడ్యుకేషన్: ప్రజాస్వామ్యంలో సమస్యలేమైనా ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలే తప్ప నిరాధార ఆరోపణలతో భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్(ఎస్టీఎఫ్) రాష్ట్ర ప్రెసిడెంట్ రామాంజనేయులు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తుపాకుల మురళీ అన్నారు. పాఠశాల విద్య ఆర్‌జేడీ బండ్లపల్లె ప్రతాప్‌రెడ్డిపై అనంతపురంలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. దీంతోపాటు ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డికి పోలీసుశాఖ రక్షణ కల్పించాలని వారు విన్నవించారు.

వైవీ రావుకు నివాళి

ప్రొద్దుటూరు : ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీ రావు మృతి తీరని లోటని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు ఎన్నార్ శేఖర్ తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శనివారం వైవీ రావు చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. డిపో సెక్రటరీ బీసీ శేఖర్, బీవీ రమణ, శేఖర్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి విరాళం

ప్రొద్దుటూరు : మండల పరిధిలోని నంగనూరుపల్లె గ్రామంలో నిర్మించనున్న కల్యాణ మండపం నిర్మాణానికి తన వంతు సాయంగా రూ.30లక్షలు విరాళం ఇస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా శనివారం నంగనూరుపల్లె గ్రామంలోని శివాలయంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. అనంతరం కల్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి భూమి పూజ చేశారు. విశాలమైన మైదానంలో రూ.70లక్షలతో కల్యాణ మండపాన్ని నిర్మిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శంకరయ్య యాదవ్, సర్పంచ్ లక్ష్మీదేవి వెంకటరాముడు, ఎంపీటీసీ క్రిస్టిపాటి సంధ్య మంజునాథ శర్మ, ఉపసర్పంచ్ గంగయ్య, ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, తొగటవీరక్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దూదేకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

కడప రూరల్ : దూదేకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా తెలిపారు. శనివారం స్థానిక ఆ సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక విప్లవకారుడని తెలిపారు. ఆయన ప్రోత్సాహంతోనే బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత లభిస్తోందన్నారు. అలాగే దూదేకులకు కూడా రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగూరు కుళ్లాయప్ప, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పాపాసాబ్ పాల్గొన్నారు.

హర హర మహాదేవ..

- శివనామ స్మరణలతో మారుమోగిన శైవక్షేత్రాలు




చక్రాయపేట : శ్రీవేంకటేశ్వర రాచరాయస్వామి ఆలయాల్లో నిర్వహిస్తున్న కల్యాణం, పాల్గొన్న భక్తులు



కమలాపురం : శివాలయంలో కవచ అలంకరణలో పరమశివుడు

పులివెందుల టౌన్ : మహాశివరాత్రి పండుగ సందర్భంగా శనివారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని ప్రాచీన దేవాలయమైన శ్రీ మిట్ట మల్లేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రిని పురస్కరించుకుని ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజాము నుంచి స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శివమనోహర్, రుద్రమూర్తులు అభిషేకాలు, రుద్రాభిషేకాలు, బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేయించారు. మిట్టమల్లేశ్వరస్వామిని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డిలు దర్శించుకుని అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ ఆలయ మర్యాదలతో వారిని సత్కరించారు. సాయంత్రం గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. మిట్టమల్లేశ్వరస్వామి కల్యాణంలో బ్రహ్మ కుమారీస్ ఓంశాంతి సంస్థ ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగాలలో మూడు శివ లింగాలను ఏర్పాటు చేశారు. రాత్రి ఆలయాల్లో శివ నామ స్మరణతో జాగరణ మొదలుపెట్టారు. అలాగే స్థానిక అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్ ఆధ్వర్యంలో నగరేశ్వరస్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో రాత్రి శివనామస్మరణలతో జాగరణ చేపట్టారు. ఉమామహేశ్వరాలయం (బసవన్నకట్ట)లో స్వామివారికి ఆలయ అర్చకులు భీమలింగమూర్తి విశేష పూజలు చేశారు. అలాగే వీరభద్రస్వామి ఆలయంలో వీరభద్రుడికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. కోతి సమాధి ఆలయం వద్ద ఉన్న ఉమాశంకర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

బండ లాగుడు పోటీలను ప్రారంభించిన వైఎస్ భాస్కరరెడ్డి

పులివెందుల రూరల్ : మహా శివరాత్రి సందర్భంగా మండలంలోని మోట్నూతలపల్లెలో శనివారం నిర్వహించిన బండలాగుడు పోటీలను వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. పులివెందుల నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి 8 జతల ఎద్దులు ఈ పోటీలలో పాల్గొన్నాయి. గెలుపొందిన విజేతలకు వైఎస్ భాస్కర్ రెడ్డి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బయపురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఓబుళరెడ్డి, వేణుయాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని కనంపల్లె గ్రామ సమీపంలో ఉన్న నామాలగుండు సిద్ధలింగేశ్వరాలయంలో మహా శివుడికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అలాగే మండల పరిధిలోని మోట్నూతలపల్లె గ్రామ సమీపంలోని గవి కోనమల్లేశ్వరస్వామికి శివరాత్రి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచ లింగాల కోన, గుండాలయ కోన, నల్లపురెడ్డిపల్లెలోని ఉమా మహేశ్వరస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన ప్రసాదాలను ని ర్వహించారు.

కమలాపురం : మహా శివరాత్రి, శని త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిట లాడాయి. శంభో.. శంకర.. అనే నినాదాలతో ఆలయాలు మార్మోగాయి. పట్టణంలో వెలసిన శ్రీ పాతాళ సోమేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మధుసూదన శర్మ, సాయినిఖిల్ శర్మల నేతృత్వంలో స్వామి వారిని ప్రత్యేక కవచంతో అలంకరించారు. ఉదయం స్వామి వార్లకు రుద్రాభిషేకాలు, శనీశ్వర పాశుపత, మృత్యుంజయ పాశుపత రుద్ర హోమాలు, మహా పూర్ణాహుతి, అలంకరణ, దర్శనాలు నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వారు తమ ఇంటి వద్దకు వచ్చినపుడు భక్తులు కాయ కర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. అలాగే మండల పరిధిలోని గంగవరం, కోగటం, కంచన్నగారిపల్లె, కుంట, మీరాపురం, రామాపురం, టి.చదిపిరాళ్ల, దాదిరెడ్డిపల్లె, పెద్దచెప్పలి, దేవరాజుపల్లె తదితర గ్రామాలలో వెలసిన శివాలయాలకు భక్తులు తెల్లవారు జామున నుంచే పోటెత్తారు. ఆలయాల నిర్వాహకులు భక్తులకు అన్నదానాలు ఏర్పాటు చేశారు. కాగా స్థానిక రైల్వే గేటు సమీపంలో వెలసిన శ్రీరాధాకృష్ణ మందిరంలో బ్రహ్మకుమారీస్ కమలాపురం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచ శివ లింగాలను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. అలాగే మండల పరిధిలోని టి.చదిపిరాళ్లలో వెలసిన శ్రీఅగస్త్యేశ్వరస్వామి దేవస్థానంలో శివ పార్వతుల కల్యాణం జరిగింది. శనివారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. సగిలి వెంకటసుబ్బారెడ్డి, పావని దంపతులు కల్యాణ దంపతులుగా వ్యవహరించారు.భక్తులు కనులారా స్వామి వార్ల కల్యాణాన్ని వీక్షిస్తుండగా మంత్రో చ్చారణలతో పురోహితులు అమ్మవారికి మాంగల్యధారణ చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



పులివెందుల : ప్రత్యేక అలంకరణలో నామాలగుండు సిద్ధలింగేశ్వరుడు

వేంపల్లె : పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీదుర్గా గవి మల్లేశ్వరస్వామి గ్రామోత్సవం శనివారం వైభవంగా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ రాఘవేంద్రప్రసాద్ తెలిపారు. అమ్మవారిశాల వీధి నుంచి పట్టణ పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక పాతపేట వీధిలోని భవాని నీలకంఠేశ్వరస్వామి ఆలయం, గాండ్లవీధిలోని శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో అర్చకులు శేషగిరిరావు, ఎస్.ప్రసాద్‌శర్మ, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె : మండలంలోని బుగ్గమల్లేశ్వర ఆలయంలో శనివారం మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. శివపార్వతుల కల్యాణాన్ని ఆలయ కమిటీ సభ్యులు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బండలాగుడు పోటీలను సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్‌రామాంజులురెడ్డి ప్రారంభించి విజేతలకు బహుమతులను అందజేశారు.

ముద్దనూరు : మహాశివరాత్రి పర్వదిన వేడుకలు శనివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మండలంలోని బొందలకుంట గ్రామంలోని పురాతన బసవేశ్వరస్వామి ఆలయంలో మధ్యాహ్నం శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఆలయంలోని భారీ బసవేశ్వరస్వామి విగ్రహమూర్తికి ప్రత్యేక పూజలుచేశారు. మండలంలోని యామవరం, మంగపట్నం, ముద్దనూరు శివాలయాల్లో శివరాత్రి పర్వదిన సందర్భంగా భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

వేముల : మండలంలోని శివాలయాలు శనివారం భక్తులతో పోటెత్తాయి. మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని భక్తులు తరలి రావడంతో శివాలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. మండలంలోని శ్రీమోపూరి భైరవేశ్వరస్వామి ఆలయం, వేములలోని శ్రీమంజునాథేశ్వరస్వామి ఆలయం, భూమయ్యగారిపల్లెలో నాగలింగేశ్వరాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహా శివరాత్రి సందర్భంగా శనివారం వేకువ జాము నుంచే భక్తులు శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే వేములలోని శ్రీమంజునాథేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం చేశారు.

చక్రాయపేట : స్థానిక శ్రీవేంకటేశ్వర, రాచరాయ స్వామి ఆలయాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివ పార్వతులు, శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి కల్యాణం వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. పురోహితులు జగన్నాథశాస్త్రి, అనంతపద్మనాభ శర్మలు స్వామి వారి మూలవిరాట్‌లను ప్రతేకంగా అలంకరించారు. పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.ఈ ఉత్సవ విగ్రహాలను కేరళ వాయిద్యాల నడుమ ఊరేగింపు వైభవంగా సాగింది. ఈ కార్యక్రమాలు ఆలయ కమిటీ చైర్మన్ ఓబుళరెడ్డి, మాజీ చైర్మన్‌లు రామాంజనేయరెడ్డి, చక్రపాణిరెడ్డి, హరినాథరెడ్డి, ఏపీ ఆగ్రోస్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో జరిగాయి. రాత్రి నిర్వహించిన మాయాబజార్, సత్యహరిశ్చంద్ర నాటకాలు భక్తులను అలరింపజేశాయి.

బండలాగుడు పోటీల్లో సంజామల ఎద్దు ఫస్ట్

చక్రాయపేటలో నిర్వహించిన బండ లాగుడు పోటీల్లో నంద్యాల జిల్లా సంజామలకు చెందిన గుండెం చెన్నారెడ్డి ఎద్దులు ప్రథమ స్థానంలో నిలిచి రూ.50 వేలు, రెండవ బహుమతిని పెండ్లిమర్రి మండలం బాలయ్యగారిపల్లెకు చెందిన నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి ఎద్దులు రూ.40వేలు, మూడవ బహుమతిని వల్లూరు మండలానికి చెందిన పుల్లావుల సురేష్ ఎద్దులు రూ.30 వేలు, పోతి రెడ్డిపల్లెకు చెందిన చాగంరెడ్డి ఈశ్వరరెడ్డి ఎద్దులు నాలుగవ బహుమతి రూ.20 వేలు, ప్రొద్దుటూరుకు చెందిన అచ్చుకట్ల గౌస్‌బాషా ఎద్దులు ఐదవ బహుమతి రూ.10వేలు, ఆరవ బహుమతిని నందిమండలంకు చెందిన పసుపులేటి బ్రంహయ్య ఎద్దులు రూ.5 వేలు నగదును గెలుచుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

జమ్మలమడుగు : కన్నెలూరులోని కేథేశ్వరస్వామి కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలగాడి వీధి సమీపంలో ఉన్న గ్రంథేసోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందిజేశారు. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో వారి ఆధ్వర్యంలో స్థానిక ఓం శాంతి వీధిలో శ్రీశైల మల్లికార్జున జ్యోతిర్లింగ దర్శనం ఏర్పాటుచేసి భక్తులకు దర్శనార్థం ఏర్పాటు చేశారు.

జమ్మలమడుగు రూరల్ : మండలంలోని కన్నెతీర్థం శ్రీ త్రిపుర సుందరి సుందరేశ్వర ఆలయాలకు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. అలాగే జమ్మలమడుగు పట్టణంలోని సోమేశ్వర ఆలయం, భీమలింగేశ్వర ఆలయాలకు భక్తులు తరలివచ్చారు.

మైలవరం (జమ్మలమడుగు రూరల్) : మైలవరం మండలంలోని అగస్త్యేశ్వరకోనకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు చేశారు. శనివారం సాయంత్రం ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

లింగాల : మండలంలో శనివారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని లింగాల, పార్నపల్లె, వెలిదండ్ల, కర్ణపాపాయపల్లె, అంబకపల్లె, మురారిచింతల, ఇప్పట్ల తదితర గ్రామాల్లోని శివాలయాల్లో శివరాత్రి వేడుకలను నిర్వహించారు. మండలంలోని ఆయా ఆలయాల్లో పరమేశ్వరుడిని దర్శించుకుని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. లింగాల వనంబావి శివాలయం వద్ద చెక్కభజన కార్యక్రమాలు, జడలయ్య మఠం వద్ద ఆర్కెస్ట్రా, వివిధ ఆలయాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించారు. ఆయా ఆలయాల వద్ద భక్తులకు గుగ్గిళ్లు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

తొండూరు : మండలంలోని బోడివారిపల్లెలోని గవి లింగేశ్వరస్వామి ఆలయం, మల్లేల దేవరకోనలోని కత్తి మల్లేశ్వరస్వామి ఆలయం, అగడూరు, తొండూరు, ఇనగలూరు, సైదాపురం, సంతకొవ్వూరు శివాలయాలతోపాటు ఊడవగండ్ల కన్యకలచెలిమి శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఊడవగండ్ల కన్యకలచెలిమి ఆలయ ఆవరణలో నిర్వహించిన బండలాగుడు పోటీలలో మొదటి, రెండవ స్థానాలలో నిలిచిన ఎద్దులకు వైఎస్సార్‌సీపీ నాయకులు, సంతకొవ్వూరు గ్రామ మాజీ సర్పంచ్ గంగనపల్లె బాలగంగిరెడ్డి, నాగార్జునరెడ్డిలు రూ.50వేలు, రెండవ బహుమతి రూ.40వేల నగదు బహుమతులను అందించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చెన్నూరు : మండలంలోని శివాలయాలు, పెన్నానది ఒడ్డున వెలిసిన శ్రీమల్లేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. టంగ్రురోడ్డులోని నాగేశ్వరస్వామి ఆలయం, ఉప్పరపల్లె గ్రామంలో ఉన్న మల్లేశ్వరస్వామి ఆలయం, శివాలపల్లి పరిధిలో ఉన్న కాశీ విశ్వనాథస్వామి ఆలయం, బలసింగాయపల్లె గ్రామ పరిధిలో ఉన్న కై లాసగిరి సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయం, కొండపేట గ్రామంలో ఉమామహేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. రామనపల్లి గ్రామంలో ఉన్న శివాలయం, కాశీ విశ్వనాథస్వామి ఆలయంలో శివపార్వతులకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. రామనపల్లె శివాలయంలో ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మాసీమబాబుతో కలిసి ఆర్టీసీ చైర్మన్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కొండాపురం : మండలంలోని నీలమల్లేశ్వర కోనలో పార్వతీ పరమేశ్వరస్వామి కల్యాణంను వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింత రాజనరసింహారెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాలప్పకోనలో ఘనంగా శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సింహాద్రిపురం : మండలంలోని భానుకోట సోమేశ్వరస్వామి క్షేత్రం, గురిజాల అప్పస్వామి ఆలయంతోపాటు ఆయా గ్రామాల్లోని శివాలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. ఈ ఏడాది టీటీడీ ఆధ్వర్యంలో రూ.5 కోట్ల వ్యయంతో నూతన ఆలయాలలో కొలువుదీరిన సోమేశ్వరస్వామి, పార్వతిదేవి అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. శనివారం రాత్రి ఉత్సవ కార్యక్రమం నిర్వహించి ఆదివారం వేకువ జామున 2 గంటలకు ఆలయ అర్చకులు శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నారు. పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సింహాద్రిపురం, లింగాల ఎస్‌ఐలు సునీల్‌కుమార్‌రెడ్డి, హృషికేశవరెడ్డిల పర్యవేక్షణలో పటిష్ట చర్యలు తీసుకున్నారు. మండల పరిధిలోని గురిజాల గ్రామంలో అప్పస్వామి సమేత రామాలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అప్పస్వామి బ్రహ్మోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



పులివెందుల : విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తున్న వైఎస్ భాస్కర్‌రెడ్డి, తదితరులు



పులివెందుల : మిట్టమల్లేశ్వరస్వామి సన్నిధిలో వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు



సీకేదిన్నె : బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ పి. నరేన్ రామాంజులు రెడ్డి



ముద్దనూరు : శివపార్వతుల కల్యాణం చేస్తున్న అర్చకులు



వేముల : శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు



మైలవరం : అగస్త్యేశ్వరకోనలో గ్రామోత్సవంలో స్వామివార్లు



సింహాద్రిపురం : భానుకోట సోమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు



పొలతలకు తరలివచ్చిన అశేషజన సందోహం



చెన్నూరు : కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



ముద్దనూరు : శివపార్వతుల వేషధారణలో చిన్నారులు



జమ్మలమడుగు : సుందరేశ్వరుడుకి పూజలు చేస్తున్న దృశ్యం

ప్రయాణికులతో బస్టాండు కిటకిట

కడప కోటిరెడ్డిసర్కిల్: మహాశివరాత్రిని పురస్కరించుకుని శనివారం ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండు కిటకిటలాడింది. ఆర్టీసీ అధికారులు గోపాల్‌రెడ్డి, డిప్యూశ్వర్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు. పొలతల, నిత్యపూజకోనలకు బస్సులను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని కడప రీజినల్ మేనేజర్ గోపాల్ రెడ్డి తెలిపారు. ఆర్టీసీ సీఐలు గోవర్ధన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, శ్రీలతలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



శైవ క్షేత్రాలకు వెళ్లే బస్సుల వద్ద భక్తుల రద్దీ

చొప్ప దగ్ధం

రాజుపాళెం : మండలంలోని తొండలదిన్నె గ్రామానికి చెందిన చెన్నంగి పెద్ద వెంకటరాముడుకు చెందిన చొప్ప ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి దగ్ధమైంది. ఆ గ్రామం నుంచి ప్రొద్దుటూరుకు ట్రాక్టర్‌లో చొప్పను తరలిస్తుండగా వెలవలికి వెళ్లే రహదారిలో విద్యుత్ డ్రమ్ము వద్ద ఉన్న లైన్లు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అగ్నిమాపకశాఖ అధికారులు వచ్చి మంటలను అదుపు చేశా రు. రూ.30 వేలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



తిలకిస్తున్న జనం



నృత్య ప్రదర్శనలో చిన్నారులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని ఉల్లిమెల్ల రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న శిల్పారామంలో మహా శివ రాత్రి పండుగను పురస్కరించుకుని శనివారం సాయంత్రం ఫాతిమా మెడికల్స్ ఆధ్వర్యంలో అంకాలమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాల చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సినీ, జానపద, శాస్త్రీయ పాటలకు చిన్నారులు వేసిన నృత్యాలు అలరించాయి. శిల్పారామ ఏఓ సుధాకర్, డ్యాన్స్ మాస్టర్స్ చిట్టి, పొలగిరి ప్రదీప్, సిబ్బంది పాల్గొన్నారు.

నాగనాథేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



ఖాజీపేట : పూజలందుకుంటున్న నాగనాథేశ్వరస్వామి



చాపాడు : ప్రత్యేక అలంకరణలో శ్రీవీరభద్రస్వామి

ఖాజీపేట : ఖాజీపేట సమీపంలో కొండపై కొలువైన నాగనాథేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి స్వామికి అభిషేకాలు చేశారు. అనంతరం పార్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించారు.

అల్లాడుపల్లె క్షేత్రంలో..

చాపాడు : మండలంలోని అల్లాడుపల్లె శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం భక్తుల శివనామ స్మరణతో మార్మోగింది. మండలంతోపాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి వీరభద్రస్వామి దేవాలయంలో వీరభద్రస్వామి, కేథారీశ్వరుడులను దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ ఈఓ శ్రీనివాసులు, చైర్మన్ జీటీ వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించారు. శ్రీ వీరభద్రస్వామి అన్నసత్రం, సర్వజన అన్నసత్రం, ఆర్యవైశ్య అన్న సత్రాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

- ఓ వైపు వీరభద్రస్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరగా, మరో వైపు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చెక్కభజన, కోలాటం, ఆర్కెస్ట్రా, పౌరాణిక నాటకాలు, జెయింట్ వీల్, ఊయల వివిధ రకాల ఆట వస్తువులు అందరనీ అలరించాయి.

దువ్వూరు : పాత దువ్వూరులోని భీమలింగేశ్వర స్వామి ఆలయం, పుల్లారెడ్డిపేట త్రిపీఠకాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. త్రిపీఠకాలయం, గుడిపాడు గ్రామంలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణ ఉత్సోవాలు నిర్వహించారు. దువ్వూరులో ఓంశాంతి భవనంలో మూడు అడుగుల మంచు శివలింగాన్ని ఏర్పాటు చేశారు.